అభినవసరస్వతి

యువ నూత్న మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపబడుచున్నది.

జానపాడు.

సంపుటము 18 | 1927 సం॥ ఫిబ్రవరి నెల. | సంచిక 11

విషయములు.

౧ యుంకిపాటలు - చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు
౨ గర్భవతులకు సలహా - నరసింగ్ రోట్సు
౩ పదప్రవృత్తి - కృష్ణాపత్రిక
౪ శ్రీయాజ్ఞవల్క్య దూషణము - పింగళి సుబ్రహ్మణ్యకవిగారు
౫ భాగవతము - చింతలపల్లి నరసింహశాస్త్రిగారు
౬ నాగరఖండము - సంపాదకుడు

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0
పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc, etc.

శ్రద్ధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, వనికేపల్లి
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, గా..
౩ రాజా రాజా పరాంకుశరావు దేశాయి గారు. గూడవరం.
౪ రాజసింగు గారు- వెల్లటూరు సంస్థానము మేనేజరు- వెల్లటూరు.
౫ శ్రీమద్వేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖు గార్లు, అల్లాపుర సంస్థానము.

పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు,
౨ ఎనమద్ర లక్ష్మీనరసింహము గారు, మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వెంకటాద్రి అప్పారావు, బహద్దరు గారు, వుయ్యూరు యెస్టేటు.
౪ రాజా మంత్రిప్రగడ వెంకట హనుమంతరావు, రాఘవరావు గార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావు గారు, కరణం, మోత్కంపాడు.
౬ శ్రీ జ్ఞానయామంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకటరెడ్డి దేశముఖు గారు, గుండవరము
౮ చారబుడ్డి రత్నారెడ్డి పటేలు గారు, న్యాలపోగుల
౯ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖు గార్లు- నారాయణపురము
౧౦ టి. లక్ష్మణసింగు గారు, జోనగాం
౧౧ వెల్లటూరు నరసింహారావు గారు, జోనగాం
౧౨ రంగాచార్యులు గారు, ముక్త్యారు, దేశముఖు, గసికుపలి.
౧౩ ఓకులపల్లి కృష్ణారెడ్డి గారు, కేశవాపురము.
౧౪ బాగన్నమూడి కుప్పుస్వామినాయుడు గారు, కారంచేడు
౧౫ పిశుపాటి వెంకటరాయశర్మ గారు, కరవది
౧౬ శ్యామాపంతుల వెంకటేశ్వరరావు గారు, తహశీల్దారు, సిరిసిల్ల.
౧౭ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యా గారు, మానుకోండూరు
౧౮ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లం గారు- సాతాపురం
౧౯ కొత్వాలి వెంకటేశ్వరరావు గారు, సంగెం

సహాయులు

౧ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రి గారు, చెన్నపట్టణము.
౨ బుదంపాటి సుబ్బయ్యగారు, మర్చెంట్, కాకినాడ
౩ సంగెం రామారావు గారు, సంగెం
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ వెల్లటూరు కేశవరావు దేశముఖు గారు, వెల్లటూరు
౬ రంగాబత్తుల రంగయ్యగారు, నర్సారావుపేట

అభినవసరస్వతి

సంపుటము ౧౮ | జానవారు జయ సం॥ మాఘమాసము | సంచిక ౧౧

యెంకిపాటలు.

యెంకినాయుడు బావల క్రీడాసల్లాపములను బట్టి వారిరువురిని నికృష్టజాతి మిథునముగాఁ జూపట్టుచున్నారుగదా? అట్టి మిథునమును గవి వర్ణించినపుడౌచితికై కదా యీ యపభ్రంశభాషను గైకొని దానినిఁ బోషించి యున్నాఁడు. తచ్చరిత్రము బఠించువారు నేర్చికోఁదగిన నీతి యెట్టిది యగునో రసజ్ఞులకుఁ దెలియదా? కావ్యమున నాయకుఁడుగా నుండఁదగిన పూరుషుఁ డెట్టి మహానుభావుఁడుగా నుండవలయునో నే నిట విస్తరించి గ్రంథము నేల పెంచవలయును? ఇది సర్వ విదితము. అది యటులుంతము- నే నిదివఱలో

"అధికారి నిర్ణయములో మే మిరువురమును భిన్నాభిప్రాయుల మగుచున్నారము."

అని వ్రాసియున్నాఁడను. అధికారిపదమునకు వేంకటేశ్వర్లుగారు

"అబ్రిపేత్పురాణార్థమును"

వ్రాసి యున్నారు. అధికారి యనఁగా, అనుబంధ చతుష్టయములో నొకఁడు. ప్రతి గ్రంథారంభమునకును అనుబంధ చతుష్టయ ముండితీరవలెను. ఈ విషయము బందరులోని పండితుల నడిగి వారు తెలిసికొందురని నే నిట విస్తరింపక విడిచితిని. ప్రస్తుత మధికారి యనఁగా? ఈ యెంకి పాటలను చదివి యానందింపఁ దగినవా రెవరు? పడవలు లాగుకొనువారు, ఏఱము తోడుకొనువారు, నాటు నాటుకొనువారు, లోనగువారు. వీరు తఱచు నికృష్టజాతులకుఁ జేరినవారే. వీరు గ్రంథములలో నాయకత్వమును గైకొనఁ దగినంతకాదు గదా కొంతయేని నాగరికత కలవారుగా జూపట్టుట యరుదు. అట్టి నాగరకత యెట్టకేలకు లభించునెడల నిట్టి భాషను మాటాడరు. వేయేల?

"భార్యాపే రెవరనిన — యెంకి"

అదియు కాక వెంకయ్యకూడఁ బ్రత్యుత్తర మిచ్చుటకు నోరు తిరుగని నాయఁడు భావ నాయకుఁడా? ఔచిత్య పోషణమునకుఁ గవిత్వ మెల్లఁ దజ్జాతీయ మగు నపభ్రంశ వాఙ్మయమా? దానిని సమర్థించుటకై మహామహు లగు లాక్షణికాగ్రగణ్యులను రంగస్థలమున కీడ్చుటా? వారి వాక్యములకును, వారి వ్యాఖ్యానములకును దోఁచినట్లుగా నర్థ తాత్పర్యములు లిఖించుటా? ఔరా! సాహసము. ఇదివఱ కీయెంకి పాటలవంటి పాటలే లేవా? పాడువారే లేరా? వినువారలు లేరా? ఆనందించువారలు లేరా? ఇందఱును నుండిరి కాని యిట్లు సమర్థింపఁ బూనువారు మాత్రము లేరు. ఇవి యెక్కడ నుండవలయునో అక్కడనే యుండెడివి కాని ఇపుడు ముద్రాయంత్ర కారణమున సర్వత్ర సంచరింప వీలుకలిగి, శ్వపచులకు రైలువలనఁ గొంత యస్పృశ్యత తొలఁగినట్లే యివియును దమ యస్పృశ్యతను మెల్ల మెల్లన వీడుచున్నవి.

చ॥ మునుపు మహాకవీంద్రులు సమున్నతరీతి నొనర్చు కబ్బముల్
వినుటకె నోచఁగాని యవివేకుల కాఁతలు తాటియాకులం
దున నశియించె నోటఁబడు తుంపురులేనియు నిప్డు దచ్చువ
చ్చినకతనన్ జగాన విలసిల్లెడి మేటి కృతుల్ నశించెడిన్"॥

దాని సటులుంతము——

"యన్నింబానాం పరిణతఫలస్ఫీతి రాస్వాదనీయా
యచ్చైతస్యాః కబళనవిధౌ కోవిదః కాకలోకః"

అని పండితరాయ మహాకవి వ్రాసి యున్నాఁడు. వేపపండ్లు తినఁగలిగినవియె యైనచోఁ దినుటకుఁ గాకవులను భగవంతుఁడు వానితో పాటు సృష్టించియే యున్నాఁడని దాని తాత్పర్యము. అగుచోఁ బండితులగు బ్రహ్మశ్రీ ఆదినారాయణ శాస్త్రుల వారేల వీరికి వ్రాసిరో విజ్ఞులగు వేంకటేశ్వర్లుగారేల మెచ్చుకొనుచున్నారో, తెలుప వలసి యున్నది. శాస్త్రులవారు వారి హృదయమును మెల్లగఁ జాఱ విడిచినారు. చూడుఁడు.

"అందుఁ గల భాష కొంచెమంత తక్కువ శాఖకు చెందిన దన్నంత మాత్రమును పురస్కరించికొని"

ఈవాక్యమునుబట్టి శాస్త్రిలవారికి భావయందలి గౌరవము స్పష్టమగుచునే యున్నదికదా, మఱియు నీవాక్యమును వారెంతో జాగ్రత్తగా వ్రాసియున్నారు. కాని యేమైనను ఇందు—

కొంచెము.

అనునది తీసివేయక తప్పదు. రొంకిపాటలలోని భావపూర్తిగా నపభ్రంశమే కదా? శాస్త్రిలవారి యాశయము తేతియ్య పదములు లోనగు పదకవిత్వములలోఁగూడ నక్కడక్కడ గ్రామ్యపదములున్నవి. ఉన్నను వానిని రసజ్ఞు లాదరించుచున్నారు. ఇందంతకన్న నెక్కుడుగా గ్రామ్యపదము లున్నవని కానుఁడు, లేదా సర్వమును గ్రామ్యభాషామయమే యనుకొనుఁడు. అయినను రసము చిప్పిలుచుంటచే వీని యెడల బండితు లందఱును బరమాదరమును జూపవలయు నని పొడకట్టుచున్నది. వీరింకను రస స్వరూపమును విస్తరించి లోకమునకు బోధించి దాని కీపాటలను బొధమోదాహరణముగ సమన్వయించు నంతపూనికతో నున్నట్లువారి వ్రాతలోని యక్షరములవలన ధ్వనించుచున్నది. నిజముగా శాస్త్రిలవారు రసస్వరూపవిదులే యైన యెడల బ్రస్తుతమగు శృంగార రసమున కాలంబన విభావ సామగ్రియగు రొంకి నాయఁడుబావల యందు, లాక్షణికులు వ్రాసిన

మహాకులీనత్వాదిసంపత్తి నెట్లు సమర్థింపఁగలరో చూచి యానందింపవలె నని యున్నది. పూర్ణసామగ్రి రామాదులయందుఁ గూడ దొరకకపోవచ్చును. అట్టివి సర్వశూన్యముగ నాలంబనవిభావమును గైకొని వితండవాద మొనర్చు టిదియేటి సహృదయత్వము?

"సాక్షరా విపరీతాశ్చే ద్రాక్షసా ఏవ కేవలమ్"

కొంద ఱీరొంకి స్వీయయా? పరకీయయా? సామాన్యయా? యని వాదోపవాదము లొనర్చుచున్నారు. నే నీచర్చకు సమ్మతింపను. రొంకి మహా పతివ్రతాశిరోమణి. నాయఁడుబావ యేకపత్నీవ్రతుఁడు, అగుచో లాభమేమి? వారలయెడఁ గవి యుపయోగించిన భావ వారి నధోగతి కీడ్చుచున్నది.

"చండాలు వాకిట వండుకొన్నది యుంబలాయె నే మతిరపా లాయెనేమి"

మంచి భాషలో నుత్తమనాయికానాయకుల నధికరించి వ్రాసి యైనను రసము స్ఫురింపఁజేయుని కవులకవనములు మాత్రము గ్రామ్యములా? యని పై వాక్యములలో నక్కడక్కడ ధ్వనించుచున్నది. నిస్సంశయముగా నవియును గ్రామ్యములు కావు గాని ఈకవికిని వారికిని జాలభేదము కలదు. వారు

శ్లో॥ స్పృహణీయగుణై ర్మహాత్మభి శ్చరితే వర్త్మని యచ్ఛతాం మనః
విధిహేతు రహేతు రాగసాం వినిపాతోऽపి సమ స్సమున్నతేః"

అను భారవి కవీంద్రుని వాక్యమున కుదాహరణమై యిప్పుడు కొంత సన్మానమునకుఁ దగి జన్మాంతరమునందేని యుత్తమ కవిత్వ రచనా సమర్థులై కృతార్థతనందగలరు గాని ప్రస్తుత కావ్యకర్తకుఁ గల్గిన యూహయే నికృష్టమగుటచేత ముందుఁగూడ నీయన కవనమున కౌన్నత్యము కలుగదేమో యని విచారింపవలసియున్నది. ఆదినారాయణ శాస్త్రులువారు లోనగు వా రిందురసము సాధింతుమని యనుచున్నను పాత్రములను బట్టి యిట సర్వథా రసాభాసమే నాకు గోచరించు చున్నది.

" తిర్యఙ్మ్లేచ్ఛగతోऽపివా "

మ్లేచ్ఛ, అవ్యక్తేశబ్దే మ్లేచ్ఛులనగా సర్వసామాన్యముగా మన వారు వ్యవహరించుచున్న తురుష్కులు మాత్రమే కారు. అవ్యక్తమగు భాషను మాటలాడు ననాగరికు లెల్లరును, అగుచో సంస్కృతేతర భాషలన్నియు మ్లేచ్ఛ భాషలే కావలయును. సందేహమేమి? మ్లేచ్ఛభాషలే! అగుచో నన్నయ తిక్కనాదుల కెల్లరకును నీ దోషము సమన్వయించు చున్నదే? నిక్కముగా సమన్వయించును. అగుచో గతియేమి? ఇదియే గతి- ఏది యందురా? సంస్కృత భాషలో బలె వ్యాకరణాది సంస్కారములకు లోఁగి రచియించినచో దానిని బ్రాజ్ఞులు సమ్మతించిరి. అక్కడికిని గొందఱు కేవల గీర్వాణభాషాభిమానులు సమ్మతింపనే లేదు. చూడుఁడు

శ్లో॥ ఆంధ్రభాషామయం కావ్య మయోమయ విభూషణం ।
గీర్వాణారణ్య సంచారి విద్వన్మత్తేభ శృంఖలమ్ ॥

ఇట్టి వివాదములకుఁ గారణమేమి ? మన గురుస్థాంధ్రముకూడ విజ్ఞులకు మ్లేచ్ఛ భాషగా గనుపట్టుటయే- దీనింబట్టియే యిప్పటికింకను ఈ భాషకు సమగ్రముగు కట్టుబాటు లేర్పడలేదు. అక్కృతముననే ప్రాచీన మహాకవి ప్రయోగ రహస్యముల నెఱుఁగని కొందఱు పిన్నలు సుప్రయోగముల నప్రయోగములని యాక్షేపించుటయు నట్టి పట్టున పూర్వ ప్రయోగ రహస్యములను దెల్పి స్వాభిత్వమును సమర్థించు కొనుటయు, అట్టి పట్టున లక్షణ గ్రంథకర్తలయొక్క నేమని వైరస్యమున్న దానిని గూడ దగినంత ప్రమాణమును జూపి ఖండించుటయుఁ దటస్థించినది- కాని లాక్షణిక సమయము నుల్లంఘించి తోఁచినట్లెల్ల సమర్థింపఁబూనలేదు. ఆ యీ యంశమును బోధించుననియే.

“ వ్యాకరణమొక్కటే త్రోవ, మహాకవులొకత్రోవ ” లోనగు పద్యములు-

అవి ప్రస్తుతమునకు లవమును నుపకరింపవు. మన మాతృభాష యగు నాంధ్రము నే మనవారు మ్లేచ్ఛభాషలలోఁ జేర్చినపుడు షేక్స్పియరు భాషను వేదభాషగా నంగీకరింతురా ! కావున నిందా ప్రస్తావనాత్త నక్కఱలేదు. అగుచో నన్నయాదులతో పాటుగా షేక్స్పియరు మహాకవితో పాటుగా ప్రస్తుత గ్రంథకర్తగారికి భాషాప్రపంచమున స్థానమేర్పడిన దని సంతసింతురా ? సలక్షణమగు విభావ సామగ్రియు నట్టి భాషయు నిందుండెనేని యపుడా విషయము చర్చనీయమగు; గాని యిపుడా ప్రశంసయే లేదుగదా ? ఇవి పామరుల మెచ్చుకోలుకు గవి రచించె నందురా ? సమ్మతమే- దాని కింత ప్రయత్న మెందులకు ?

లోకోభిన్నరుచిః

కనుక గ్రంథకర్తగారికి నీచాతి నీచపాత్రముల శృంగార మెట్లు రచించిన నది మూలిత్య భంజకముగాక యుండునో యట్లు రచింప వలయు నని యూహ కలుగింపఁబోలు ! దానింబట్టి వారు తమ రచన నట్లు వినియోగించిరి. దీనికింత వాదప్రతివాదము లెందులకు ? గురు శిష్య భావము లెందులకు ? అవినయా లెందులకు ? క్షమాపణ లెం

దులకు ? ఎవరి చిత్తము వచ్చినట్లు వారు రచించుకొందురు- వారి నెవ రాఁగగలరు ? ఆనుట కథ కాక మొక్కటిది ?

శ్లో॥ స్వాధీనో రసనాంచలః పరిచితాః శ్శబ్దాః కియంతః క్వచిత్ ।
క్షోణీంద్రో న నియామకః పరిషదశ్శాంతా స్వతంత్రం జగత్ ।
తద్యూయం కవయో వయం వయమితి ప్రస్తావనాహుంకృతిస్వచ్ఛందం।
ప్రతిసద్మగర్జత వయం మౌనవ్రతాలంబినః ॥

వేంకటేశ్వర్లుగారేమి, ఆదినారాయణశాస్త్రులుగారేమి ప్రస్తుతమున దితరసామగ్రి లేదని యొప్పుకొనుచుండియు దఱచుగా రసముఅని ఘోషించుచుందురు; ఇది యేటికర్థము ?

"సాధ్యోహి రసో యథా తథం కవిభిః"

అనురస మిట్టివిధమున సాధింపఁదగినదియే యగునోటు ?

"కవినా ప్రబంధ ముపనిబధ్నతా సర్వాత్మన పరతంత్రేణ భవితవ్యం తత్రోయదిరసాననుగుణాం స్థితింపశ్యేత్ తాం భంక్త్వాపి కథాంతర ముత్పాదయేత్. నహీతివృత్తనిర్వాహణేన కవేః కించి త్ప్రయోజనం ఇతిహాసాదేవ తత్సిద్ధేః "

ఈధ్వన్యాలోక కారుని రసపరతంత్రత్వమునకు మనవా రిద్దానినే యుదాహరణముగాఁ గైకొనుకోటు ?

"ద్విత్రాఏవ కవయః ద్విత్రాణ్యేవ కావ్యాని "

అనుగణనలోనికిఁ బ్రస్తుతగ్రంథమును రచయితయును జేరుదురని వీరి యాశయమొకో? , వీరి వ్రాతలయర్థమువలన వీరికింత కోరిక యున్నట్లు స్ఫురించుచున్నది. ప్రత్యక్షదర్శన మొనర్చినపుడు శాస్త్రులవారికిని నాకును జరిగిన ప్రసంగమునుబట్టి శాస్త్రులవారి పీఠికను వ్రాయుటకు గారణము సమర్థనీయము గాని యుట్లే వారొప్పుకొన్నట్లు తేలినది. అట్లొప్పుకొనుటకు నా యాగ్రహమునకు జంకుటగా వేంకటేశ్వర్లుగారు సమర్థింపబూనిరి. దీని కుపోద్ఘాతముగ శ్రీశాస్త్రులవారు "రస స్వరూపమును చదువరులకుఁ జవిచూపి" అని యేమో వ్రాయ మొదలిడినారు. ఇతరు లేల చవిచూడవలెను? వారిని పరమోన్నత స్థానమున కెక్కించి వృథాగా బత్రికలకుఁ బని గల్పించుచున్న శాస్త్రులవారే చవి చూపి

ఇది రసాభాసము కాదు.

అని నిర్ణయించుట యుక్తము. వేంకటేశ్వర్లుగారు గ్రంథకర్త గారి యనుమతిని సంపాదించి వారి యుక్తరములనుగూడఁ బ్రకటించి లోకము నారాధించుట యుక్తము. ఇది రసాభాసమన్నంతనే దీనికొక పెద్దలోపము లేదు. ఆద్యంతములు సర్వమును రసాభాసమే యనుట చే నిది కడుంగడు హేయము, యత్కించిద్రసాభాసమునకు మహాకవు లొకింత యవకాశము నిచ్చుచునేయున్నారు. పోనిండు పూర్తిగా "రసాభాసమే" యైనను సహింపవచ్చును, ఏమందురా? దానికిం దగినసామగ్రిని చక్కఁగా సేకరించి యుండుటచేత. అగుచో నిక వాద మెందులకు?, దానిని విమర్శకు లన్యథాగా నగపడించి పూర్వాలంకారికసమయముల నిందు సమన్వయింపఁ జేయుచు నేవియో ప్రౌఢోక్తులు ప్రకటింపఁ బూనుటచే నింతగా వ్రాయవలసివచ్చినదని ప్రాజ్ఞలోక మెఱుఁగుఁగాక; అనుక్తమన్యతోగ్రాహ్యం.

ఒడ్డెగీతము.

౧ పేట్రాయిసామిదేవరా! నామొఱసోడ! పేట్రాయిసామిదేవరా!
కాటీసురాయుడా! కదిరినరసిమ్ముడా! నీకైన మాటకాఁడ!
నిన్ను నమ్మియున్నవాఁడ పేట్రాయిసామిదేవరా ॥
౨ వేఁకశుప్పు చెరిపెట్టియు, రాకాసివాఁ గోపాముతోడఁగొట్టియు,
వోపినన్నికిళ్ళంలోన వచ్చిచొచ్చి వెతికి వెతికి బాపనోండ్రచదువు
లెల్ల బమ్మతేవరకిచ్చినోఁడ! ॥పేట్రాయిసామిదేవరా॥
3 తాఁబేలయినీవు పుట్టఁగా, మున్నీటికాడ దేవరాచ్చసులెల్లఁ జేరఁగాఁ
దోవఁజేసి కొండక్రింద దూఱితిఅవఁ బుట్టినట్టి పావనంబయిన
వెన్న దేవళ్ళకిచ్చినోఁడ! ॥పేట్రాయిసామిదేవరా॥
౪ ఉండగాఁడవైనాకు తేవయా, గోవింద! రచ్చింపరావయా, పందిలోనఁ
జేరి కోఅపంటితోన మొత్తిభూమి ఒంటువిందు చేసినట్టి చందమామ
యక్కమగఁడ! ॥పేట్రాయిసామిదేవరా॥

౫ నారసింమ్మ! నిన్నునమ్మితి, నేనాంటికైన నాకు నీకుపాదమేగతి
నోఁ పెద్ద స్తంభానవచ్చి పహ్లాదుగాచి కోరమీసమెత్తి శత్రుగుండె
బద్దలుసేసినోడ ॥పేట్రాయిసామిదేవరా॥

౬ బుడితిబాపనయ్యవైతివి, బలిశక్రవర్తినడిగి భూమియేలుకొంటివి,
పొడుగుకాళ్లోడవై యడుగు వానిమీద బెట్టి తడవులేక లోకములు
మడిమెసేతతొక్కినోడ ॥ పేట్రాయిసామిదేవరా॥

౭ రెండుపదులువొక్కసారిగా, ఆదొరలనెల్ల సెండాడి తొరపరసుగా
గండగొడ్డలిసేతబట్టి గుండతెనముతోడ మంచిదండకాల్సనువు
కొనుచు కొండకపుడెయేగినోడ ॥పేట్రాయిసామిదేవరా॥

౮ రామదేవరచ్చించరా, నాకునెల్ల, భూమిలోనబుద్ధిచెప్పరా!
ఏమితప్పు సేసినానో సామి నాయప్పబుద్ధి నీమంచిచల్లదనము
నామీదనుండజూపు ॥పేట్రాయిసామిదేవరా॥

౯ దేవకీదేయికొడుకవై, యెంతోరికైన తెలియరానంతవోడవై,
ఆవులగాచుకొని ఆడోండ్లగూడుకొని తావుబాగజేసికోని
తక్కబిక్కచూపినోడ ॥పేట్రాయిసామిదేవరా॥

౧౦ యేదాలునమ్మరాదని, యీశాస్త్రిలబోదాలుబాగులేదని,
బోదాలుచేసికొనుచు బుద్దులుచెప్పకొనుచు నాదాయినోడవైన
సల్లనయ్య నీవెగదర ॥ పేట్రాయిసామిదేవరా॥

౧౧ కల్కినాదొరవు నీవెరా, నాతో, బల్కరా బాలక్రిష్ణుడా!
చిల్లంగపురమునందు చిన్నిగోపాలుడా! పిల్లంగోవిచేతబట్టి
పేటపేటతిరిగినోడ ॥పేట్రాయిసామిదేవరా॥

౧౨ ఒడ్డెకులమునందుబుట్టితి, నీవిచ్చినట్టి మడ్డెముట్లెత్తబట్టితి,
ఊరూరుదిరిగికొనుచు ఉన్నోళ్ళచూచుకొనుచు నీవునేనన్నమాట
నిక్కముగ వదలినాడ ॥పేట్రాయిసామిదేవరా॥

గర్భవతులకు సలహా.

ప్రతిరోజును సరిగా కాలవిరేచనము కావలెను. మూత్రము బాగుగా పోవుటకు విస్తారముగా నీరు త్రాగవలెను.

మంచిపండ్లను, కాయగూరలను, ఆకు కూరలను విస్తారముగా తినవలెను.

మాంసమును కోడిగ్రుడ్లను అధికముగా తినగూడదు. 5, 6, నెలలు నిండినపిమ్మట ముఖ్యముగా మానివేయవలెను.

సాయంకాలము పుదాత్తమగునట్లు భోజనము చేయగూడదు.

మంచిగాలిలో వసించుచుండవలెను. గృహకృత్యములను చేయుచునే యుండవలెను.

పరుండుగదిలోనికి గాలి బాగుగా వచ్చునట్లు కిటికీ తలుపులు తెరచియుంచవలెను. రాత్రిపూట 8 గంటలసేపు నిద్రించవలెను.

పగటిపూట ప్రతిదినమును రెండుగంటలసేపు కాళ్ళను యెత్తుగ చోటను పెట్టుకొని పరుండవలెను.

ప్రతిదినమును బాగుగస్నానము చేయవలెను. 8 వ నెలలోను 9 వ నెలలోను వేడిగానుండు నీళ్ళలో కూర్చుండవలెను.

దళసరి బట్టలను, వంటికి అంటిపెట్టుకొనియుండు దుస్తులను కట్టగూడదు.

పండ్లను బాగుగా తోముకొనుచుండవలెను.

పక్షమున కొకసారి మూత్రమును పరీక్ష చేయించుచుండవలెను.

ఏమాత్రమైన అస్వస్థత కలుగగనే వెంటనే వైద్యునకు తెలుపవలెను. (నరసింగ్ నోట్సు)

—• పడుపువృత్తి. •—

రష్యాలోని "సోవియట్టు రిపబ్లిక్కు" వారు పడుపువృత్తిని నేరముగ శాసించిరి. ఏ పురుషుడైనను వ్యభిచారము కొరకు స్త్రీకి ధనము నిచ్చిన యెడల నాలేదు గవర్నమెంటుయొక్క దండనకు దప్పక

చాత్రికగుడు. జారుచక్రవర్తుల ప్రభుత్వము నేలుచుండిన కాలములో రష్యాయందు పడుపువృత్తి శాస్త్రీయముగ నెంచబడుచుండెను. ఒక స్త్రీ పడుపు వృత్తిని బ్రవేశించినప్పుడు శిష్యులగు క్రైస్తవ పురోహితులు వచ్చి ఆశీర్వదించెడివారు. పోలీసు అధికారులు సహితము ఆ మహోత్సవము సుకరించెడివారట! కాని రిపబ్లికు స్థాపింపబడిన పిమ్మట నీదురాచార మంతయు మాన్పబడినది. నేడు రష్యాలో నే స్త్రీయు బహిరంగముగ పడుపు వృత్తి నవలంబింపరాదు. అట్టివృత్తి నాదరించు పురుషులే స్త్రీలకంటెకూడ నెక్కువ దండనార్హులుగ నెంచబడుచున్నారు. ఈవిషయములో తక్కిన ప్రభుత్వములు కూడ "సోవియట్టు రిపబ్లిక్కు" ననుసరించుట యుక్తము.

క్షయవర్ష దూషణము.

ఉ॥ అక్షయ వీవటంచు సముదంచిత మోదముతో ననారతం
బక్షయమైన సౌఖ్యనిచయంబు ఘటించెద వంచు నెంచిన
ట్యోక్షయవై సమస్తజనులోర్వఁగరాని యపారఘోర దు
ర్భిక్షముఁ గూర్చినావు గదవే పద వేకడు వేగిరమ్మునన్ ॥

చ॥ చెలఁగదవేల? నెల్లరు నిసీ! యనఁజేరువనున్న నీమృతిం
దలఁపక సర్వజీవుల నితాంత మనోవ్యథ పాలుచేసి య
గ్గలముగ నౌను "చెట్టుచెడు కాలము వచ్చినఁ గుక్కమూతి పిం
దెలు జనియించు" నన్ననుడి నిశ్చయమేగద యోక్షయాబ్దమా! ॥

తే. గీ॥ ప్రభవ యేతెంచి నీప్రాభవమ్ము వమ్ము
జేసి నీరూపు మాపున నింతయేని
భావమున లేక వీక నిప్పగిదిమిట్టి
పడెదవదియేలనే? క్షయాబ్దంబ! చెపుమ ॥

ఉ॥ చల్లనివాఁడు, సస్యములఁ జక్కఁగఁ బాలెడువాఁడు ధాత్రిరం
జిలఁగ సంతతంబుఁ గనుపచ్చే గనువాఁడగు రాజె రాజగా

నెల్ల విధంబులం దనరె నేమియు నీకఁ ఫలమేమి గల్గు ? నీ
యుల్లము దుష్టపూతనికులొప్పె ధరాతల మెన్న ఖిన్నమై ॥

సీ॥ ఘనతర మేఘాంధకారమ్మునకు మారు,
కర్షకదుఃఖాంధకార మలరె
సముచిత జలదగర్జాధ్వానములకు మారు
జనుల యాక్రందన ధ్వనులు చెలఁగె
ప్రోన్నృత్తటిత్ప్రభా ప్రకరంబులకు మారు,
వితతదైన్యప్రభా తతులు వెలసె
దంభోళిధరుని కోదండంబులకు మారు,
సూమునఁగాన్పు మనుచు దండములు ప్రబలె।

తే॥ గీ॥ వినుతమై యొప్పువర్షాంబువునకు మారు
సంతతంబగు నేత్రాశ్రుజలము గురిసె
నట్టి దుష్కాలమును నుద్భవించినావొ
మత్సరగ్రస్తవా ! ఓయి వత్సరంబ !

ఉ॥ కర్షకు లెల్లవేళల నఖండతరంబగు నేకదీక్షతో
"వర్షము వర్ష" మంచును జపమ్ము నొనర్చుట నాలకించుచున్
హర్షమునీర, నిర్దయత, స్వాంతమునం దనరారనోసి దు
ర్వర్షమ ! వర్షహైన్యమును బాటిలఁ జేయుటనీకు ధర్మమే ?

తే॥ గీ॥ అందు రార్యులు "కలిపుర్లో, నధికమాస"
మనుచు" పాపి చిరాయువై" రటంచు నటులె
అధికమాసము, దీర్ఘాయు వమరె నీకు,
నీకు దౌష్ట్యంబు నింక వర్ణింపనేల !

చ॥ అనుపమ పాపకార్యరతుఁడై తనరారెడు వానిధాత్రిలోం
జనతతినుండి యావలకుఁ, జయ్యనఁద్రోయు విధంబునోప నీ
యనితర దుస్స్వభావమును, నల్పశుభావహునౌ ప్రకాంతమును
గనుటనె గాదె నిన్నుగడ, గాఁబడద్రోసిరి వత్సరంబులన్॥

సీ॥ భీకరంబగు ననావృష్టిచే సస్యంబు,
లెండిపోవఁగ నేడ్చు చుండువారు
ధృఢతరోరు క్షామదేవతా కరములఁ
జిక్కి కూటికిలేక సొక్కువారు
ఆర్జితంబగు ధనంబంత చోరులపాలఁ
జేసి సంతాపంబుఁ జెందువారు
అకటా! ప్రళయకాల, మాసన్న మాయెఁ గా,
బోలు నంచు భయంబు బొందువారు.
తే॥ గీ॥ ఎచట నేవేళఁ జూచిన నిట్లు తనరు నహహా
నీదు సామర్థ్య మేమనఁగవచ్చు
మా తిరస్కారములఁగాంచి మముఁ ద్యజించి
వడిగఁ జనుమమ్మ! ఓ క్షయవత్సరమ్మ!

ఉ॥ పోయెను దాన నెట్లయినఁ బోవుదుఁ గొండలవెంటఁ బెట్టకం
బోయిన గాని నాము మిలఁబూర్తి సార్థము గాదటంచు ని
ట్లాయితమైన సంకట చయంబును గూరిచి మారణక్రియం
జేయఁగఁబూను కొంటివె యశేష జనుల్వెలిగంద ఛీ! క్షయా!

భాగవతము.

సంస్కృతభాగవతమును రచించినది వ్యాసమహర్షి యని యని యెదరు కాని చక్కఁగఁ బరిశీలించిన దాని రచించినవాఁడు వ్యాసమహర్షి కాఁడని తోఁచెడిని. వ్యాసులకవిత్వము ద్రాక్షాపాకము. భాగవతకవిత్వ మతికఠినతమ నారికేళపాకమై పామరులకే కాక పండితులకుఁ గూడ దుర్భేద్య మయి యొప్పెడి. శిరీషసుమపేశలం బగు వ్యాసుని నోటనుండి యిట్టికఠినము లగుపదములు వెలువడునా? భాగవతపీఠికయందే భారతమును రచించినపిదప భాగవతమును రచించినట్లు చెప్పఁబడియున్నది. లలితపదసందర్భముగ సరళముగ నంత రసవంతముగ భారతమును రచించిన యావ్యాసుల సహజకోమలమగు వాక్కునుండి యినుపసెనగలవంటి కఠినతమ శబ్దములు నిర్గమించునే! ప్రప్రథమమున రచించె ననిన, నప్పటికిఁ జక్కనిశైలి లాలిత్య మలవడి యుండదు గాన నారికేళపాకముగఁ బడిన దనినఁ జెల్లును గాని యనేక గ్రంథములు రచించినపిదప వ్రాసినదనినఁ జెల్లునా? ఈ భాగవతము నెవ్వఁడో యొక యనాఘ్రాతకవిత్వవైభవుం డగుపండితుఁడు రచించి యుండనోపు. బొప్పదేవుఁ డనునొక గూర్జరగురుఁడు దీని రచించి యశః ప్రశస్తికై తత్కర్తృత్వము వ్యాసులపై మోపి యుండవచ్చు నను నానుడియే సత్యమై యుండునని తోఁచెడి.

దీనిని గుఱించి చరిత్రములయం దెచ్చటను విచారించి యుండలేదు. ఇది యేకాలమున రచింపఁబడినదో చెప్పుటకుఁ దగినయాధారము లేమియు లేవు. భారతము రచింపఁబడినపిదప రచింపఁబడిన దనుటచేతను నిందు భక్తిమార్గమే విశేషముగ బోధింపఁబడియుండుటచేతను క్రీస్తువునకు వెనుక మతప్రాబల్యము హెచ్చిన పిదప రామానుజాచార్యుల కీవలనో యావలనో క్రీ. శ. 10 శతాబ్దముననో 12 శతాబ్దముననో రచింపఁబడి యుండవచ్చు నని తోఁచెడి.

ఇది సంస్కృతమున నంతకఠినముగ వ్రాయఁబడినను దెనుఁగున మిగుల లలితముగ ద్రాక్షాపాకమునఁ బోతనాముఁచే వ్రాయఁబడినది. ఈయాంధ్ర భాగవతమున భారతమువలె నంతప్రౌఢిమ గలది కాకపోయినను గొంచె మించుమించుగ దానిని బోలిన దని చెప్పవచ్చును. భాగవతకథాసన్నివేశము భారతకథాసన్నివేశమువలె నంతమనోహర మైనది కాదు.

భాగవతమునందలి ప్రధానకథ భగవంతుని దివ్యావతారమహిమానువర్ణనమే యయినను భగవద్భక్తులమహిమయును, భగవంతుఁ డవతరించు కాలమున నుండుమనుష్యుల చరిత్రలును, భగవద్భక్తులగు నీభరతఖండమునం గలరాజుల చరిత్రములును నందందు వర్ణింపఁబడినవి. భగవంతుని యిరువదియొకయవతారము లిందు సంగ్రహముగ వర్ణింపఁబడినను, ముఖ్యముగఁ గృష్ణావతారకథయే ప్రధానకథగఁ గైకొనఁబడి విపులముగ నభివర్ణింపఁబడినది. కథాకల్పన యొంతయు భగవద్భక్త్యుద్రేకమును బోధించుచున్నది గాని కొన్నికొన్ని స్థలముల నిప్పటివారికి నీతిబాహ్య మనియు లోకమును నున్మార్గమునఁ బొన్పు ననియు సందేహింప నెడ మిచ్చుచున్నది. ఇట్టికథాకల్పన భారతమున నెచ్చటను లేదు.

ఇందు దశమస్కంధమున శ్రీకృష్ణుని బాలక్రీడల నాఁటను గోపికల పయ్యెదలను బట్టిలాగుట, గోపికలు స్నానమాడుచుండ వారి వస్త్రములు అపహరించుట, కొడుకులు లేరని వగచుగోపికలతోఁ దన్ను మగనిగఁ గైకొన్నఁ గొడుకులు గలుగుదు రని మేలము లాడుట, యివి మొదలగు కొన్ని పైకి నీతిబాహ్యములుగఁ దోఁచు విషయములు వర్ణింపఁబడియున్నవి. ఇవి భగవద్ధర్మములకు విరుద్ధములుగ నుండుటవల్ల జనాదరణీయములు గావనియు, నీతిబాహ్యములనియు, రసభంగ మనియుఁ గొందఱు నవనాగరకు లనియెదరు. మఱియు, శరద్రాత్రులయందుఁ గృష్ణుని మురళీనాదమునకుఁ జొక్కి గోపికలు మదనవివశలై మగలను బిడ్డలను విడిచి గృహంబుల వీడి యొంటిమై యమునానదీపులిన ప్ర

దేశముల కరిగి శ్రీకృష్ణునిం గని కవియు వేఁడుటయు నతఁడు గోపికలను జూచి యిల్లు విడిచి మగలను విడిచి యొంటిగఁ గులాంగన లిటు వత్తురా! లోకులు మెత్తురా! ఇంతకుఁ బతివ్రతలు నిందింపరా! మగఁ డెట్టివాఁడైనను విడుచుట పాపహేతువు గదా! నన్ను ధ్యానించినను, నాకథలను, విన్నను, నన్నుఁ గీర్తించినను, నాదర్శనము చేసినను మీరుకృతార్థను లగుచుండ నిట్టి తుచ్ఛవాంఛల నేల పూనితి రనియు, భర్తృశుశ్రూషయే స్త్రీలకు సనాతనధర్మ మని పెద్దలు చెప్పుదు రనియు సనాతనధధర్మములు వీడుట కులటాధర్మ మనియు నింకను నెన్నియో ధర్మములుపదేశించి యిండ్లకుఁబొమ్మని రాయి యైనను గరఁగునట్లు తులువ యైనను దుర్వృత్తిమానునట్లు నీతివాక్యామృతమును గురిపింప, నాగోపికలు తమ్మట్లు నిరాకరించినందుల కెంతయు వగఁ గూరి, నీవే దిక్కని నమ్మిన నమ్ము నీలాగున నిరసించుట ధర్మము కాదనియు నెవ్వారేమి యడిగిన నది యిచ్చువాఁడవు, మోక్షసుఖము గోరువారికి మోక్షమిచ్చులాగునఁ గామసుఖం బభిలషించువారికిఁ గామసుఖం బిచ్చుట నీకుధర్మమనియు, మాకు సర్వమును నీవే యనియుఁ బతిపుత్రాదులు నీస్వరూపములే కాని యన్యములు గావనియు, నీలాగున శుద్ధాద్వైతమునుగనఁబఱచి కాముకులను గూర్చి విరహిణులు పల్కు పల్కులు పల్కుటయు వారియందుఁ గృష్ణుఁడు కరుణగలవాఁడై ముందు తాను జెప్పిన నీతివాక్యములు స్వోక్తివ్యాఘాతమును గల్పించు నను విచారము వీడి వారితోడ రమించి వారిని ముక్తురాండ్రఁ గావించె నని కథకల్పించుట గడుం గడు నేవగొల్పుచున్న దనియు "యద్య దాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరే జనాః। స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే॥ న బుద్ధిభేదం జనయేత్" అని యుపదేశించిన కృష్ణమూర్తి శ్రేష్ఠుఁ డగుతాను లోకమునకు దుర్మార్గము బోధించుట యుచితము గాదనియు, భర్తను వీడి జారులం గలియుట నిరయహేతువని బోధించుచుఁ దానే పరస్త్రీలతో రమించుట యెంతయు గర్హణీయమనియు,

భక్త్యతిశయమును బోధింప నిట్టికథయే కల్పింపవలయును! ఇంకొక విధమున లోకమునకు నీతి బోధకముగ ననుష్ఠేయముగ నాదరణీయముగ నుండులాగునఁ గల్పింపరాదా యనియు నెంతురు. నిష్కామమయ భక్తివిశేషమును బోధింప నతిశయోక్తిగ నిట్లనుచితముగఁ గథకల్పించుట యనుచితమే. గోపికలు కామించి తనకలయిక వేఁడ హితముపదేశించి జారులం కలియుట నిరయహేతువని చెప్పి యిఁకమీఁద వారికట్టి విషయాసక్తియు దుర్మార్గప్రవృత్తియు లేకుండఁజేసి తనదర్శనకీర్తనములచేతనే వారిని ముక్తురాండ్రనుగఁ జేసెనని కల్పనచేసియుండిన నెంతయు రమణీయంబుగనుండెడి ననుట సర్వలోకానుసరణీయంబై యలరును.

ఇట్లు నీతిబాహ్యములుగఁ గనుపించు విషయముల నన్నిటిని నాంధ్రభాగవతమునకు దశమస్కంధమునకుఁ టీకవ్రాసిన వాలపర్తి నాగేశ్వరశాస్త్రులువారు గడుఁబ్రయాసతో భాగవతమునకుఁ గృష్ణపరమాత్మతో గోపికలు విహరించుట మొదలగునవి వాస్తవార్థము కాదనియుఁ వేదాంతార్థ మాలాగున రూపకాలంకారమునఁ జెప్పఁబడినదనియు, గోపికలన నింద్రియము లనియు, కృష్ణభగవానుఁలు వారితోఁ గ్రీడించుట యన జీవుఁడు తద్ద్వారమున విషయగ్రహణ మొనర్చుటయని యిట్లె సర్వకథలకును వేదాంతశాస్త్రములోని యర్థము నైక్యపరచి యొకవిధముగ సమాధానము చెప్పియున్నారు.

ప్రకృతివాదు దివ్యజ్ఞానసమాజసామాజికులును భగవద్గుణములకు విరుద్ధములగు గుణములు కలిగియుండుటంబట్టి కృష్ణుఁడు దేవుఁడు గాఁడని వాదించు దుర్వాదముల ఖండించుటకై యట్లుగోపికావస్త్రాపహరణ మనఁగ మాయను హరించుట యనియు, వారు నీళ్ళలో మునిఁగియుండుట యన మాయలో మునుఁగుట యనియు, వారిని నీళ్ళు వదలి పైకి వచ్చిన వస్త్రము లిచ్చెద ననుట మాయ దాఁటిన ముక్తి యొసఁగెదననియు, నేవేవియో కాలయుక్తులు పన్ని సమాధానములు చెప్పుచున్నారు. కాని లోపల నిట్టిసమంజసమైన యర్థ ముండఁ బైకిట్లనుచితార్థము తోఁచునట్లు కావ్యమును రచించుట యంతరమణీయము

కాకపోవుట యటులుండ నేయార్థమను కావ్యదోషమున కెడ మిచ్చు చున్నది. ఇతరుల యాక్షేపణములకు సమాధానము చెప్పుటకై బుద్ధి మంతు లగువారు తమపాండిత్యబలముచే నిట్టియర్థాంతరములు గల్పించి నను గవియాశయ మదియై యుండ దని తోచుచున్నది. కవియాశమే యదియైనఁ గథలయందే వేదాంతము నిగూహితమై యుండ మరల శ్రుతిగీతలు మొదలగు వేదాంతార్థముల నేల యుపపాదించును. పురంజనోపాఖ్యానము వేదాంతార్థమును బోధించు న్యాఖ్యాయిక; దాని యర్థము దుర్బోధముగ నుండుటచే బాహ్యార్థమే జనులకు స్ఫురించు నేమో యని కవియే దానిని వ్యక్తీకరించి యున్నాఁడు. గోపికా క్రీడాదులకును సన్మార్గసమాజమువారును, నాగేశ్వరశాస్త్రులువారు చెప్పు నంతరార్థమె ముఖ్యమయిన దుర్బోధముగ నుండుటచేఁ బురంజ నోపాఖ్యానమునకువలె దీనికిని నర్థవివరణము చేసియుండఁడా? కాన గోపికాక్రీడాదుల కితరులు చెప్పునర్థాంతరములు కవియాశయము గాదని స్ఫురించుచున్నది. మఱియు గ్రంథమున కంతకును నాగేశ్వర శాస్త్రిగారి యభిప్రాయము చొప్పున వేదాంతార్థమెముఖ్యార్థమయినఁ బురంజనోపాఖ్యానమువలెఁ గృష్ణుఁ డవతరించుట గోపికలతో విహ రించుట, కంసునిఁ జంపుట మొదలగు కథ లబద్ధములయి మూలచ్ఛే దము ఘటిల్లును. ప్రబోధచంద్రోదయము వేదాంతార్థ ప్రతిపాదక మగునాటకము. దీనిఁ బ్రవర్తించిన వేదాంతార్థము స్పష్టముగఁ దెలియును. అయినను దానియందలి కథయంతయు నబద్ధమయినట్లు భాగవతమునందలి కృష్ణావతారకథ యంతయు నబద్ధమగును. కాన గ్రంథమునకు నంతకును వేదాంతార్థము ముఖ్యమనుట సాహసిక వాదమే కాని వేఱొండుగాదు.

శ్రీధరుఁడు మొదలగు సంస్కృతభాగవతవ్యాఖ్యాత లీఘట్టము లకు లాక్షణికార్థముల గ్రహింపక శక్త్యర్థములనే గ్రహించి యొక విధమున సమాధానము చెప్పినారు. అదెట్లులనిన:—

గోపికలు కృష్ణాంగసంగముచేఁ గర్మబంధము వీడి గుణమయము లగు దేహములను వీడి దివ్యదేహముల ధరించి ముక్తిం జెందిరని శుకా

చార్యులు చెప్పె పరీక్షితుఁడు "గోపికలు కృష్ణభగవానులను దేవతా బుద్ధిచే స్పృశింపలేదు, కాంతుఁడనుబుద్ధిచే స్పృశించిరి, కాన గోపికలు ముక్తి నెట్లు చెందిరి" అని చేసిన ప్రశ్నకు శ్రీధరాచార్యుఁడు, పతిపుత్రాదులు బ్రహ్మస్వరూపు లయినను గోపికలకు వారియందు బ్రహ్మత్వబుద్ధి లేదు. కానఁ బతిపుత్రాది సంగతివలన ముక్తి యెట్లు లేదో యట్లు కృష్ణునియందును గాంతుఁడను బుద్ధియే కాని బ్రహ్మ యను బుద్ధిలేదు గాన ముక్తిలేదు. గోపిక లెట్లు ముక్తి జెందిరని యడిగినట్లర్థము చేసి సమస్తజీవులయందును బ్రహ్మత్వము మాయచే నావృతమై యున్నది. కృష్ణపరమాత్మ మాయచేఁ దిరోహితుఁడు గాని శుద్ధపరబ్రహ్మమే కాన నాయనయందు గోపికలకు బ్రహ్మ మను బుద్ధి లేకపోయినను ముక్తిగలుగవచ్చునని నిర్లిప్తుఁడును బుణ్యపాపవివర్జితుఁడును రాగద్వేషాదిశూన్యుఁడును, నగు నాకృష్ణపరమాత్మకును గోపికలకును బరదారపరపురుషాభిస్పర్శనమువలనఁ బాపము రాదని సమర్థించినారు. కాని యిదియంత రమణీయముగఁ గానిపింపదు. తాను నిర్లిప్తుఁడయినను మూఢదృష్టికి నిది హేయముగ నుండుటంబట్టి లోకోద్ధారకుఁ డగు కృష్ణుఁడు లోకసంగ్రహముకొఱ కయిన నది చేయకుండుట ధర్మవు కాని చేయుట యధర్మమని పామరులకుఁగూడఁ దోఁచును.

ఆంధ్రహరివంశమునందును, సత్కృత హరివంశమునందుఁ గృష్ణుని బాలక్రీడల వర్ణించినాఁడు గాని గోపీవస్త్రాపకర్షణాదులు వర్ణింపలేదు. శరద్రాత్రులయందలి గోపికావిహారము వర్ణించినను, నిట్లు స్వోక్తివ్యాఘాతముగఁ దానే పరపురుషసంగతి దుష్టమని బోధించి తానే పరదారాభిమర్శనము చేసినట్లు చెప్పఁబడలేదు. ఈవిషయ మొక్క భాగవతమునందు మాత్రమే చెప్పఁబడినది. "పతిలోనున్నంత బంధ్యన గోకే" యనున్నట్లు పోతనయుఁ దనభాగవతమునఁ దు,చ, తప్పకుండఁ దనది కొంత తాళ్ళపాకమువారిది కొంతచేర్చి వర్ణించియున్నాఁడు.

భక్తి విశ్వాసములుగల పూర్వపుకాలమువారికి నెట్లు చెప్పినను సరి పోవును గాని హేతువాద మొనర్చు నీకాలమున కిది దేవునిపై భక్తి విశ్వాసములు గలిగించుటకు బదులుగ భక్తివిహీనతనే గలిగించు చున్నది. సర్వులకును ననుసరణీయం బగునర్థమునే గ్రంథముల యందుఁ బొందుపఱుపవలయును గాని యొకరికి ననుకూలము నొకరికిఁ బ్రతికూల మగునర్థమును బొందుపఱుపరాదు. లోన నెట్టియర్థ మున్నను బైకి సర్వజనాదరణీయమును దేశకాలపాత్రములకుఁ దగినదియు నగు నర్థమునే వ్యక్తీకరింపవలయును గాని యనముచితము లగునర్థముల వ్యక్తీకరింపరాదు. దానివలన గీడేకాని మేలులేదు.

ఆంధ్రీకరించునపుడు రమణీయము లగు నరకాసురాదియుద్ధము మున్నగు విషయము లిందు లేకపోయినను హరివంశాది గ్రంథముల నుండి గ్రహించినట్లు హేయమగు నీవిషయమును వదలియుండిన నెంతయు హృదయంగమమై యుండును.

ఈభాగవతబాహ్యార్థమును బురస్కరించుకొని కొందఱు మతా చార్యులు గోపాలవల్లభాదిమతములఁ గల్పించుకొని కృష్ణుఁ డెట్లు నిర్లిప్తుఁడో యట్లె యతని భక్తులగు మహనీయులని బోధించి కృష్ణపర మాత్మ గోపికలతోడ విహరించినట్లు తామును గంచుకోత్సవాదులఁ గ్రీడించుచుండ నీవల నట్టియుత్సవాదులు నిలిపివేయఁబడిన సమా చారము చదువరు లెఱింగి యుండవచ్చును. నేమూర్థ మెంతయనర్థ ప్రదమాయెనో చూచితిరా? ప్రసాదగుణవిశిష్టం బగు కావ్యంబే కావ్యంబు.

ఇట్టి కొన్ని యసందర్భము లీ భాగవతమునఁ గనఁబడుచున్నను మొత్తమున నీ గ్రంథమున భక్తిరసము సంపూర్ణముగ వర్ణింపఁబడిన దనియే నా యభిప్రాయము. చంద్రునకుఁ గళంకమట్లీ గోపికావిహార మే యీ గ్రంథరాజమునకుఁ గళంకముఁ దెచ్చినది.

అదేమి పారవశ్యమో కాని జయదేవుఁడు, నారాయణతీర్థులు, నీ గోపికావిహారమునే తమ గీతగోవిందమునందును కృష్ణతరంగముల యందును వర్ణించియున్నారు. కృష్ణకర్ణామృతమునందుఁ జెప్పనక్కఱయే లేదు, పుస్తక మంతయు నీ వర్ణనమే.

రసములలో నెల్ల శృంగారరస మాగ్రగణ్యము. అన్నిరసముల కంటెను నీ రసమే సర్వజనమనోహరంబు. పిపీలికాది బ్రహ్మపర్యంతము గల సమస్తప్రాణివర్గంబునకుఁ దత్తదుచితంబుగ నీరసము రుచించినట్లు మఱియొకరసము రుచింపదు. కావున నీ శృంగార రసమయంబుగ భగవద్గుణవర్ణనంబు గావించినఁ బాఠకులకును, శ్రోతలకును, దద్రసాభివ్యక్తిచేఁ కృష్ణధ్యానం బనపాయంబై నిరంతరము తన్మయత్వముఁ జెంది కృష్ణధ్యానతత్పరు లయి యన్యంబు మఱచి తదేకనిష్ఠాగరిష్ఠులయి జనులు ముక్తిపడయుదు రని యెంచి కాఁబోలు మువ్వగోపాలపదముల యందుఁ బచ్చిపచ్చిగ నీ గోపికావిహారమునే వర్ణించియున్నారు.

నిక్కమారయ నీరస మట్టిదే కాని గోపికలను బరదారలనుగఁ జెప్పక కన్యకలనుగఁ జెప్పి రుక్మిణీ సత్యభామాదులను వివాహమాడి నట్లు వీరిని వివాహమాడి వారితో విహరించె నని చెప్పియుండిన వివాహిత లగు స్త్రీలతో విహరించుట గృహస్థధర్మ మనియు, శాస్త్ర విరుద్ధము గాదనియు నెంచి హేతువాదులు నోరెత్తకుండ నుండుదురు. పరదార లని చెప్పుటంజేసి యీ యాక్షేపణముల కెల్ల నెడమిచ్చుచున్నది.

భాగవతమునకు ద్వైతపరముగ వ్యాఖ్యానము చేసిన విజయ ధ్వజాచార్యులును నీ యాక్షేపణల కెల్లను నొకవిధమున సమాధానము చెప్పినారు. కాని యవి యుక్తివాదమునకు సరిపడునవి కావు.

చింతలపల్లి నరసింహశాస్త్రి.

-- ◆ బ్రహ్మ, అవభృథస్నానమునకుఁ బోవుట ◆ --

వ॥ అనివక్కాణించె. నిట్లు హాటకేశ్వర క్షేత్రంబున సర్వకామసమృద్ధిమంతమై
యాయజ్ఞంబు పంచరాత్రంబులు జరుగుచుండఁ దత్సమాప్తియందు ౨౦౪

సీ॥ విధిచోదితములైన విపులదక్షిణలచే ఋత్విక్కులైనట్టి ఋషివరులను
విద్వత్తమం బగు వివిధమైన సత్కృతిం దక్కటి భూదేవతల్లజులను
నాచ్ఛాదనప్రదానాదికంబులచేత సంధపాంగ్యాదులో నగతికులను
బహ్వన్నమున దీనభావంబువహాయించి పేరాఁకటం గుందు భిక్షుకులను
జాలఁదనిపి యంతఁ జాతుశ్చరణసంపదన్వితులును మఱియు నాగముఖ్యు
లై రమించు నాగరావనీసురుల రావించి దోసిలొగ్గి వినయమునను ౨౦౬

కం॥ "కలికాలమువచ్చుటయును నిలఁగల తీర్థములు గుడులు నెంతయు మ్లేచ్ఛా
దులచేత స్పృశింపఁగఁబడి విలయంబును బొందు. లేదు విచికిత్స యిటన్. ౨౦౭

ఉ॥ కావున నేను భీతిపడి ఖస్థిత మైనకపుష్కరంబు మున్
దావకభూమిఁ జేర్చితి. దానికి హాటకరాణ్మనాత్రచేఁ
గావలయైన మ్లేచ్ఛు లధికంబుగ మున్ కలికాలమందు నే
నేవిధమైనవానినిఁ జేర్పఁదలంచెడి నిశ్చయంబుగన్. ౨౦౮

తే॥ తత్కృతంబుగ సకమిట సత్కృతంబునకుఁ ద్వాదశాబ్దమనిమ్మియంబునను మీకు
నేమివలయునో నాత్రమృఁ డిచ్చిపోదు నధ్వరంబుఫలంబు నా కబ్బునటుల" ౨౦౯

వ॥ అనివక్కాణించుటయు నాగరబ్రాహ్మణులిట్లనిరి. ౨౧౦

తే॥ "యజ్ఞదక్షిణయుగాఁగ నభిమతించి యడుగుఁడనెదేని చెప్పెద మవధరింపు.
మానివాసంబును సదా మునుచునీవు పరమపావనముం జేయవలసియుండు. ౨౧౧

కం॥ నీవిచ్చటుస్థాపించినపావనపుష్కరముసత్త బాగుగఁజేపు మో
దేవ! యనాగానాదిక యూగత్వ్రియ లేకునదు నటు శ్రద్ధమెయిన్" ౨౧౨

వ॥ వాపువు బ్రహ్మదేవుండు ౨౧౩

కం॥ "పుష్కరమధ్యగతైతత్పుష్కరతీర్థంబు నేను బూర్వమున మహా
దుష్కృతసందోహంబులు శుష్కింప సృజించియుంటి సుచరితులారా! ౨౧౪

తే॥ పుడమి నైమిశ మంబరంబునను బుష్కరము కురుక్షేత్ర మల జగత్త్రయిని మిన్న
లగుచు నున్న వియని మీర లాలకింపరే పురాణంబులను సంయమీంద్రులార! ౨౧౫

తే॥ అట్లుగావున నామాట ననుసరించి రాత్రికికకుక్ల పక్షైకాదశీది
నమునఁ బుష్కర మునకిన్వచ్చి యొదహంబులుండును రయంష్మ్రద్ధి తార్థముగను. ౨౧౬

తే॥ అయిదునాళులలోపల నంచునచ్చి స్నానమొనరించిరయో లేక శ్రాద్ధములను
బెట్టిరయో యక్షయంబైన యుత్తిఫలముఁ బొందుదురు శ్రద్ధగల్గినభూమిసురులు. ౨౧౭

కం॥ నే సత్యలోకమునందు నివాసము చాలించి యుగసహస్రములు నీ
భూసురతీర్థమునందుండను జేసెద సంశ్రయము. వినుఁడు క్షితిసురవర్యుల్!" ౨౧౮

వ॥ అనిపలుకుటయు సకల బ్రాహ్మణులిట్లనిరి. ౧౯

ఉ॥ “ తావక మైనవిగ్రహము స్థాపన సేసెదమింక. సర్వదా
నీవట నుండుమీ మతియు నీదగుతీర్థముగూడ నిచ్చలున్
దా విలసిల్లఁజేయు మజ! దాన నశించు జనాఘసంచయం.
బీవిమయజ్ఞదక్షిణ మిదే ఘనమైనది యెంచ మాకిటన్. ౨౦

కం॥ ఈవిధమునఁ గావించిన నీవొనరించినట్టియజ్ఞ మింక సఫలంబౌఁ.
దావక మైనప్రతిజ్ఞయు నావిరి నెఱవేఱు సత్యవచనంబగుచున్ ”

వ॥ అనవుడు వెండియు బ్రహ్మదేవుండు ౨౧

తే॥“మంత్రినునఁ బిల్వఁగాఁబడి మహితమైన పుష్కరము వ్యోమమునుండి పుడమినున్న
హాటకేశ్వరమునకుఁ దా నరుగుదెంచు భూమిసురులార! యో జగత్పూజ్యులార!

ఆ॥ అస్మదగ్రమునఁ బయస్స్నాతె శ్రద్ధతోఁ బైలమంత్రమాదిఁ బఠనసేసి
యువల జపముసేయ నఖిలసర్వజ్ఞాలు జాల్గుయజ్ఞములు జపించినంతయగును. ౨౩

తే॥ సత్యలోకంబునుండి నే సరవివచ్చి జపహోమానంబులగు మంత్రనయము లెల్ల
శ్రవణ మొనరించుచుండుదు శ్రేష్ఠసలిలంపవర్యులార! జగన్మాన్యచర్యులార!” ౨౪

వ॥ అని వక్కాణించుటయుఁ దన్నాగరులందఱుం బుష్పదానపూర్వకంబుగా యాగసమాప్తికనుజ్ఞ యిచ్చి, రింతలోపల నధ్వర్యుశ్రేష్ఠుఁడగు పులస్త్యుండు నాగరపరి వారితుఁడగు బ్రహ్మకాలికిం జని ౨౫

శా॥ “ప్రాగ్జన్యత్రయపుత్త్రయుండ నరగం బాల్యప్తమా దక్షిణన్
నీయజ్ఞంబు సమాప్తమైనయదిగో నీరేజసంభూత! యీ
నాయాగ్ జన్మ మంచన్న నేదికిని యసాధ్యంబు. నీచేత నేఁ
జేయింపించెదు కర్మశేష మికఁ బోఁ జెప్పుండడే వాలింపుమా. ౨౬

తే॥ వారుకోష్ఠిల జపమును వదన నవభృథమ్ము గావింపవలె లెమ్ము తాత! వాని
నాచరింపఁగఁదగినట్టి యంబువుల సకాలమున కేగుదము విప్రగణముతోడ. ౨౭

తే॥ బ్రహ్మయొడలైన బుత్విక్ప్రవరులు నల్గు రేను హోతలునల్గురు నేగుదేర
యజ్ఞపాత్రలఁగైకొని యరిగి హోమమాచరింపుము వరుణతృప్త్యర్థ మగ్ని. ౨౮

ఆ॥ వీతిహోత్రమందు ప్రేల్చనవిధముగా నెల్లఋత్విజులును నేగుదేర
నరిగి యవభృథంబు నాచరింపఁగనో జలములం దరిష్టశాంతికొఱకు. ౨౯

తే॥ మంత్రవత్తుగ జరిగెడి మహితమైన యవభృథంబున నీతోడ నరుగుదెంచి
స్నానమొనరించు నితరజనంబుగూడఁ బాపములనుండి విడువంగఁబడును నేఁడ

చం॥ చరమ మవరంబుగా మనెడి సర్వజగంబుల నుండు తీర్థముల్
సరగున వారుకోష్ఠిలము స్థానముఁ జేరఁగవచ్చుఁ గాన భూ

సురలును క్షత్రియుల్ విశులు శూద్రులు దీక్షితులతోడఁ గూడఁగా
మరిగి ప్రయత్నపూర్వముగ నం దవగాహన మాచరింపనౌ. ౨3౧

ఆ॥ అట్లుగాన నాగరావనీదేవులతోడి భాషణంబు వీడుమింక.
వారుగూడ లేచి వత్తురు నీతోడ నవభృథోత్సవమున నాడుపొంటె" ౨3౨

వ॥ అనినవిని వనజాసనుండు కృతకృత్యుండగుటకు సంతసిల్లి గాయత్రీసహితం బుగం బయనమై జ్యేష్ఠకుండతీరంబునకుఁ జనియె. సురలును భూసురులును బులస్త్యుం డునుం బొంగుచుఁ బుత్రదారసమన్వితంబుగం బోతోగిరముతిండిపోతుతండ్రి వెంటఁ బుణ్యజలావగాహనంబుపొంటెం బోయి. రట్లవభృథస్నానార్థ మరుదెంచి యంబరంబునకుఁ హాస్తంబులెత్తెడి యఖిలజనులతోడం గూడి యా పుష్కరతటంబు బత్యంతసంబాధితం బయ్యె. బ్రహ్మగాని బ్రాహ్మణులొనర్చు నానఁ జెప్పిగాని యొక్కింతయుం గనంబడక యుండఁ దత్కర్మసమాప్తియందుఁ జతురాననుండు సర్వజనహితముగోరి సన్నిధిని సవిన యంబుగా నిలిచియున్న శతక్రతుం గనుంగొని ౨33

క॥ "ఏకత్సనుమ్మర్దమ్మున స్నాతులుగా వచ్చు దప్పుగాక వ ర్గిలు నీ
భూతలవాసులు దీక్షాన్వితుఁడనగు నన్నెఱుంగ నెరుగ గాక" ౨3౪

తే॥ నెల్లయేనుఁగుపై నెక్కి వెదురుగడకుఁ జివరఁ దగిలింపు మ్రుదుమైనజింకచర్మ
మవభృథస్నానవేళ నయ్యేణచర్మ మెడకమలలోనఁ బడ వేయుము మానువేళ! ౨3౫

ఉ॥ స్నానముసేయువేళయని సర్వజనంబు నెఱింగి యుయ్యెడక్
స్నానముఁజేసి పొందుదురు శాస్త్రసమీరితమైన శ్రేయ. మెం
తేనియు దూరసంస్థుఁడును వృద్ధుఁడు బాలుఁడుగూడ వచ్చుటక్
దానముసేసి ప్రీతిమెయిఁ దత్ఫలమొందును వృత్రశాత్రవా!" ౨3౬

వ॥ అనివాత్రకుచ్చుటయు నకండు వల్లెయని వడివడింజని ఐరావతం బధిరోహించి పొడవైన వెదురుగడచివరఁ గృష్ణాజినంబు దగిలించి జలమధ్యగుండై తత్కర్మపరిసమాప్తి యందుఁ బితామహుండు స్నాతుకాముఁడగుచుండ స్వయంబుగా నద్దాని జలంబులం బడవైచె. నింతలో దేవగంధర్వగుహ్యకులందఱును విశేషించి మనుష్యులును సమా హితులై యందు స్నానమొనర్చి. రంతఁ గ్రతుభుజులతోడం గృతస్నాతుండై సవిన యంబుగా నొద్దనిలుచున్న శక్రుంజూచి బ్రహ్మ మఱియునిట్లనియె. ౨3౭

—• బ్రహ్మ యింద్రాదులకు వరములిచ్చుట. •—

ఆ॥ "నీవు నశుముగట్టి నిలుచుండి శ్రద్ధ నీక్రతువునందుఁ జాలఁ గష్టపడితి.
కన్నెమిన్నయైన గాయత్రిఁ దోడ్తెచ్చి నాకుఁ బెండ్లిచేసినావుగూడ. ౨౩౮

కం॥ కావున యాభవ్మదభీష్టంబౌవర మర్థింపు మిత్తు. నగు భద్రము నీ.
కీ వసుగునది సుదుర్లభమైన వస్తువుగాక. తప్ప నాడినమాటల్" ౨౩౯

వ॥ అనియిట్లు పలుకుటయును నింద్రుండు ౨౪౦

సీ॥ "ప్రీతుడవైతివేని కను కెద్దవరంబు నొసంగ కెంచితే
నేతదహంబునందుఁ బ్రతియేటను నేనుఁగుమీఁదఁ కెక్కి. ని
ద్యోతితసుస్వర్గముగఁ దోఁచు చక్కగా జిన మీసుతీర్థమం
దాతతభక్తిఁ జిమ్ము నృపుఁ డయ్యెఁడు గాక గతాఘుఁ డబ్జజా! ౨౪౧

ఆ॥ సకలశత్రువుల కజయ్యుఁడై యారాజు వ్యసనములకు నెప్పుడు వశుఁడుగాక
యుండవలయు నెంతయును సుఖంబుగ దేవ! యిదియె మా మదీయ మీప్సితంబు

తే॥ అన్యు లెవరేని యాతీర్థమందు వచ్చి తన్మృగాజినయానతనుగం దానమాడ
వర్షకృతమైనపాపంబు వారలకును లేకపోవుటగాక సలింపవద్య!" ౨౪౩

వ॥ అని ప్రార్థించుటయును బ్రహ్మదేవుండు నెం డిపు నిట్లనియె. ౨౪౪

ఆ॥ "ఈత్వదుక్తమెల్ల నీప్రకారంబుగా నగును. నేనదం దీర్ఘస్థలంబునఁ
బలికినాఁడ. దీనఁబడకుము సందేహ మెంతమాత్ర మింద్ర! యిది మతిని. ౨౪౫

శా॥ ఈయానర్తము నేలునట్టియొడయం డీనాడు కుండంబునన్
డాయన్ వచ్చి తటస్థుడైన నను వేడ్కం గొల్చి యీయంచున్
హాయిం జక్కఁగఁ గూరుచుండి జలమధ్యంబందునన్ జింకతోల్
వేయంగల్గ జయంబునొంది మిగులన్ విఖ్యాతుఁడౌ భూమిజా. ౨౪౬

కం॥ ఇకార్యంబున కారయ నకార్కికి బహుళపక్షమందలి ప్రతిప
త్తెక్కుడు ప్రశస్త. మందునుజక్కఁగఁ గుతుకంబెనంచి చలువఁగవలయున్. ౨౪౭

కం॥ ఆమఱుదినమున జనములు నేనంబునవచ్చి యిచట నీరాడినచో
నామయముఁబాసి యొకసమఁ దా మొనరించినట్టికొలఁ దొలగుదు రవలన్" ౨౪౮

వ॥ అని యిట్లుచెప్పుచుండుటయు ౨౪౯

సీ॥ దైవతంబులకును ధన్వంతరికిఁగూడ నచికిత్స్యమైయున్న యట్టిదియును
నల్లగా జీడిగిన్నవిధంబునం దోఁచు పుట్టంబు మేనునిండఁ గట్టినదియుఁ
ద్రోసినంతనపోయి తొంబడిచోటులం బడునట్లు కృశియించి మిడుకుచుండియును
నడవలే కడుగులో నడుగువెట్టుచు నొక్క దండంబు నూఁతగాఁ దాల్చినదియు
నైన యతన్మిఖ్యరోగమం దరుగుదెంచి తుమ్ముచును శ్లేష్మమును దనతోడనుంచి
తద్విరించి సమీపించి తనువు వంచియొంతయు నమస్కరించి తా నిట్లనియె. ౨౫౦

కం॥ "నీవిట యజ్ఞమొనర్చుట దేవా! దూరమున వారుఁ దెలియంబడుదుర్
వారిరి నిప్పటి కెటులో యేవచ్చినవాఁడ నిటుల. నేమందు నికన్. ౨౫౧

ఉ॥ ఇందుఁడు దక్షపుత్రికల నిర్వురియేడ్వురఁ బెండ్లియాడి ము
న్నం దొకరోహిణీసతిని యక్కునఁజేర్చి రమింప నల్గి యా
చందురునిన్ గ్రసింపుమని చయ్యన నన్ను సృజించె దక్షుఁ. డీ
చందమతండు చెప్పుకొన శంకరుఁ డక్కటికంబుఁ జూపుచున్ ౨౫౨

తే॥ ఒక్కపక్షమె చంద్రమునోడఁజూచి నీవుఁ గబళింపుమన్యెడఁ బొమ్మనెఁ. గడమపక్ష
మునను దినుటకు నెవియును గనఁబడమిని నిట్లు కృశియించుచున్నాఁడ నిట్లు నేను

కం॥ జన్మము ముగిసినపిదపం దిన్నగ బ్రాహ్మణుడు దనిపి తృప్తోస్మియటం
చన్నుడి తన్ముఖంబున విన్నఁగదా యస్మత్ఖంబు విరతగాకుండున్. ౨౫౪

ఆ॥ ఏముఖంబుచివర నెంతేని తృప్తియుండె ద్విజుండు తృప్తుడని యనండో
యాముఖంబు పుడమి వ్యర్థంబె యయ్యెడి నెన్నికోట్లధనము లీయఁబడిన. ౨౫౫

తే॥ అన్ని విధముల బాగుగా నేనయట్టి యొహ్మదధ్వరమునను మృష్టాదనంబు
పెట్టి తృప్తోస్మియని యనిపింపుమయ్య యోగమోక్షంబు నెంతయు నాదరించి"
వ॥ అనియిట్లు దీనవదనంబున యాచించుచున్న యా నంబుజాసనుండు ౨౫౬

చం॥ "ఇదిమొదల్ లాహితాగ్నులగు నెల్లమహీసురులున్ ధరాస్థలిన్
మొదమున వైశ్వదేవవిధి ముక్ బలులిచ్చి [illegible] క్షత్రకోటికిన్
దదుపరి నీకు నిచ్చెదరు. దాన నగుం బరితృప్తి. గాన నా
సదయుల తక్కువాద్భవుల చక్కికి నేగకు మెంతమాత్రమున్" ౨౫౭

—• యక్షేత్రోత్పత్తి. •—

వ॥ అని వాక్రుచ్చుటయు [illegible] యక్ష్మముక్తునియె. ౨౫౮

ఆ॥ "భారతీకళత్ర! భవదీయమున్నట్టి [illegible] నందుఁజేరి తిన్న నేను
దపముఁ జేసికొనుచుఁ దమ్ముయాత్రికగ [illegible] ద. నాజ్ఞయిమ్ము వేగ నందుకొఱకు"
వ॥ అనవుడు బ్రహ్మదేవుండు [illegible]

ఆ॥ అట్టులైన సౌంతియాత్రికుం బవిత్ర [illegible] హరింపుమకొనుము యక్ష్మగదమ!
యడుగు మీద్విజాళి నభిమనోస్థలమింత జన్మమునకు నేను మున్నవోతె" ౨౬౧

వ॥ అనివిని చతుర్తుఁభూధరణీసురులం బ్రార్థించి వారివలనఁ గొంతనేల యార్జించి యందు [illegible] శ్రమంబు నేర్పఱచుకొనియెను. నచట భానువాసరప్రయుక్త ప్రతిపద్దివసంబున స్నాతుఁడైన యక్ష్మసేవితుం డద్దానిచే విముక్తుం డయ్యెను. నిష్కటికిని నందది కనుపట్టు. సకలాహితాగ్నులనును విశేషించి నాగరులనను దానిమొదల నమ్మకంబు గలదు. కలికాలంబువచ్చినను వారికిని నాఁటియిండ్లనుండు చతుష్పాత్తులకును దత్తయ

రోగంబు సంప్రాప్తింపదు. ప్రాప్తించినను దజ్ఞాధ్యంబునకుఁ దత్కుండజలస్నానంబె నివారకంబు గాని మందులతోడను మంత్రంబులతోడను వైద్యులతోడను బనిలేదని యిట్లు వక్కాణించుటయు శౌనకాదులిట్లనిరి. ౨౬౩

—• సావిత్రి యజ్ఞమునకు సకాలమున రా నవకాశంబులగుట. •—

సీ. "కొంటెనారదమౌని కుటిలవాక్కులు చెప్పి సావిత్రి రాకుండ సలిపెననియు
నల పులస్త్యుఁడు పోయి పిలుచునప్పటికిఁ గాపె పనిచేసికొను చింత మనియెననియు
నలిగి యంతట బ్రహ్మ యాభీరకన్యకఁ దత్క్షణమున నె పెండ్లాడెననియు
సురలు భూసురులు నా సుదతిఁ బెద్దగఁ జేసి గాయత్రియని పిల్వఁగడఁగిరనియు
నన్నియును నైనతరువాత యజ్ఞశాలకు దగు సావిత్రి భూదేవులఁ గిరనియుఁ
జెప్పితివి యందు సవతిగోయున్నప్పుడెటుకు నెందులకుఁ బోయె సావిత్రి యెటులఁగ జెపుము"

వ. అనియిట్లు ప్రశ్నించుటయు సూతుండు ౨౬౪

కం. "సావిత్రి తనకుఁ బెనిమిటికి దైవసమైయుండెనను చుఁ గడునమ్మ సుహృ
ద్భావమున స్వాత్మమానసయై విబుధాంగనలనెల్ల నాహ్వానించెన్. ౨౬౫

సీ. మంగళదేవతామహిళయు సర్వమంగళయును బిడౌజు సుగ్మలియు క్షమయు
స్వాహాభిధానయుఁ స్వధయును సంధతిసతియును మేధయుఁ జలజముఖియుఁ
బుష్టినామకయును బుద్ధియుం గీర్తియు ధృతినామధేయయు పతివ్రతయును
నూర్వశీ రంభా తిలోత్తమా ద్యప్సరోనారీజనంబుల వారములను
హర్షమునను సుహాసనమున్ దప్పటుచు వచ్చుటయును లేచి సావిత్రి వారితోడఁ
బ్రీతిఁ గంధర్వకిన్నరగీతవాద్యసహితమగను బ్రయాణమౌ సమయమందు ౨౬౬

వ. దక్షిణాక్షి చలించియు ఖగమృగగణంబులు కలకలంబొనరించుచు నపసవ్యంబుగా నడచియు దక్షిణాంగంబు లదరియు సావిత్రికి మనఃక్షోభంబుగావించె నది యెటులంగ కళిలామరాంగనలును నాయమపార్శ్వంబునం దాడుచుం బాడుచు హాసించుచు యథోత్సాహంబుగ యజ్ఞంబున కేనుముందుపోవలె నేనుముందుపోవలెననియన్యోన్యస్పర్థమై నడవందొడంగి. రావాద్యధ్వనులు విని తనతల్లి వచ్చునదిగాఁ దలంచి నారదుండెదురేఁగి దీనవదనంబునఁ గనులనుండి నీళ్ళు గారఁ గద్గదస్వరంబుతో నిట్లనియె ౨౬౭

—• సావిత్రికి నారదుండు గాయత్రీవివాహవృత్తాంతము సెప్పుట •—

ఉ. "నేనరుదెంచి పిల్చితిని నిన్ మొద. లంతఁ బులస్త్యుఁడున్ సమా
హ్వానము సేసె నంతయును. నక్కట! దీక్షవహించి కంకణం
బూనెడివేళ కేని చనుటనుందుటకుం జనుదేరవైతి. వో
మానిని! స్త్రీస్వభావమున మంచియుఁ జెడ్డ యెఱుంగవైతికా! ౨౬౮

క॥ దీక్షారంభముదాఁకను వీక్షించి త్వదాగమంబు వినువెత్తుటచే
బ్రాహ్మణమ కన్యకాఅకు బుద్ధిపుట్టం బంపించె నాత్మభవు జనయిత్రీ! ౨౭౦

ఆ॥ అతఁడుపోయి యొక్క గోపాభీరకన్యక దివ్యరూప బలిమిఁ దోడితెచ్చి
గోముఖమునఁద్రోసి గుహ్యమార్గంబునఁ దీసి శుద్ధయగుచుఁ దేజరిల్ల. ౨౭౧

శా॥ దానిం బెండిలియాడుమంచు నెలమిన్ దైత్యారి వాక్రుచ్చె, నీ
శానుం డాపెరుఁ బేరు పెట్టె సరిపోల్చన్ నీకు గాయత్రియాం.
చానై లింపగణంబు బ్రాహ్మణులు నయ్యాభీరవంశోద్భవ
స్త్రీని బ్రాహ్మణిగాను చేర్కొనిరి. నేనెట్లప్రత్యక్ష యాట్లుండెనో. ౨౭౨

శా॥ పత్నీధర్మముచేత నంతా నతఁడాపస్త్రీక్షి గౌరాజించె నీ
యత్నంబంతయు వ్యర్థమింక మతియున్ యజ్ఞోపయోగంబుగన్
బత్నీశాలకుఁజేర్చి దర్భరశనాబద్ధంబుగంజేసె నా
నూతన్నభీరమూరి మంజులకటిన్. నూతేల వాక్రుచ్చుటల్. ౨౭౩

ఉ॥ నిందితమైనయప్పనిని నేను గనుంగొనలే కమగ్రమున్
జెందుచు వెళ్ళివచ్చితి నిసీయని యధ్వరశాలనుండి. యీ
వందనుగు స్త్రీబెంగి యెదిశక్యమెయయ్యదిచేయు. నగ్ని హవ
ద్వం దిగనాడు యజ్ఞభుపకర్మరో! యేగదో యేగ కాఁగదో" ౨౭౪

వ॥ అనినవిని సావిత్రీదేవి ౨౭౫

సీ॥ మొదలంటఁదెగినట్టి పృథువల్లిచాడ్పున మంచుననడిమిన పద్మలతభంగి
వల్లభచ్యుత చక్రవాకివిధంబున జలవర్జితంబైన సరసిమాడ్కి
సంతమయంబునుజెందు చంద్రరేఖాకృతి పృథుగమునుబాసిన మృగివడువున
హాతభూమిపతియైన తలసేనమాదిరి వికలభర్తృకయైన వెలఁదికరణి
నెండిపోయిన మల్లెపూదండపగిది దూడవచ్చిన యాఁబెయ్యజాడ మిగుల
వాడఁబాఱిన మొగముతో వైమనస్య మొనసి కదలక నిలుచుండె నేమిగలదు. ౨౭౬

వ॥ అట్టియాయమను నవలోకించి యమరాంగనలు నారదునితో నిట్లనిరి. ౨౭౭

క॥ "ఛీఛీ! కలహప్రియా! నీవాచాలత రాగయుతకు వైరాగ్యంబున్
మూచూనె. దీనఁ గలిగెడి నాచతురాస్యవధు నీవె కంతర మింకన్" ౨౭౮

వ॥ అంత హైమవతి సావిత్రిదిక్కుమొగంబై ౨౭౯

చ॥ "ఇతఁడు కలిప్రియుండు జగదీశ్వరి! సత్యమసత్య మాడెడిన్.
ప్రతిదిన మీకుకర్మమునఁ బ్రాణములన్ ధరియించుచున్న వాఁ.
"డతివరో! నీవు నావలన నాత్మహితంబును గోరెదేని సం
తతమును నారదర్షినుడి నమ్మకు" మంచు వచించె శూలిముకన్. ౨౮౦

ఆ॥ అదియెయాది యీమహానుభావునిమాట యించుకంతయేని యెనునమ్మ.
నట్టుగాన నీదుప్రాణేశుఁడుండెడియెడకె చనుడ. మేల యేగుడమ్మ. ౨౮౧

కం॥ స్వయముగ నచటికిఁజని తత్క్రియమాణముగాంచి యవ్వాక్యార్థంబును నా
రయవలయుఁగాని కలహప్రియుఁ డనువిని యిటనెయుంట చేటతనంబౌ" ౨౨౨

—• సావిత్రి బ్రహ్మపాలికిఁబోయి దూషించుట. •—

వ॥ అనిన విని సావిత్రి. ౨౨౩

సీ॥ మాటిమాటికి గీయమానమౌ గానంబు కర్ణశూలంబౌచు గాసిపెట్ట
మర్దలానకముఖ్యమధురగానము లెల్ల బంధ్యవాద్యంబుల భాతిఁదోఁప
దత్రత్య సకలసందర్శనం బాత్మకుఁ బ్రేతదర్శనమట్లు భీతిఁగొలుప
స్వాంగసంగతమైన శృంగారమంతయు నంగారసదృశమై యగుపడంగ
హర్షరహితయయ్యు నమనస్కతంగూరి ప్రతిపదమునఁ దొట్రుపడుచుఁ గరము
కనులనుండి నీళ్ళు కాల్వలై పాఱంగ నేడ్చుకొనుచుఁ బోయి యెట్లొ తుదకు

వ॥ కారాగారంబునంబోలెఁ గటుమండపంబునం బ్రవేశించి దృగ్గోచరంబగు
తద్విధమంతయుం దిలకింపఁజాలక దీనవదనయై నిల్వఁబడుటయు నాయమం గాంచి.

సీ॥ వంచినతల యెత్త వలఁతిగా కతిలజ్జ విధి మొగంబును నేలవేసికొనియె.
నట్లధోవదనుఁడై యటునిటుం గదలక స్థాణుండు పేరు సార్థకముఁజేసె.
నేమియుం దెలియని ధీమంతుకై వడిఁ గిమ్మని యనఁడయ్యెఁ దమ్మికంటి.
బాటుమన వేలునం బుడమి గుంటపడంగ రాయంగఁజొచ్చె స్వారాట్టు పట్టు.
గోళ్ళు గిల్లుకొనుచుఁ గూర్చుండె రటఁగల తక్కినమరులెల్లఁ దిద్దభీతిఁ.
జదువుచున్న యట్టి సస్వరవేదంబు నాఁగియూఁగ మొద్దులైరి ద్విజులు. ౨౨౪

వ॥ అంత సావిత్రి సపత్నీసహితుఁడగు స్వపతింగని కనులెఱ్ఱఁజేసి ౨౨౫

తే॥ "ముదకఁడా! నీవు మిక్కిలిమూఢయైన గొల్లదానివివాహంబు గూడునొక్కొ?
దాని యిరుపక్షముల స్త్రీల ధవులు గూడ మూఱుమనువులఁబడసినవారు మూఢ.

తే॥ పసరములవోలె యత్కులప్రభవపురుషు లక్కచెల్లెండ్రఁ దల్లులం దక్కఁ దక్క
స్త్రీలనందఱి సేవింత్రనీయనంగఁ దత్కులోద్భవఁ బెండ్లాడఁదగునె నీవు?

మ॥ తృణముల్ మేయును నీరు ద్రావెడిని తత్తృష్టోపశాంత్యర్థ మం
గణముల్ మూత్రపురీషముల్విడచి బాహ్యాభ్రష్టయుంజేయు ను
ల్బణభారోద్వహనంబొనర్చు శ్రమముం బాటింపదుండం బనుల్.
కణమాత్రంబును నుండియుండ దరయన్ జ్ఞానంబు తజ్జాతికిన్. ౨౨౬

ఉ॥ అట్టులె దీనిజాతియును నంబలిచల్లలఁ బొట్టనింపుచే
పుట్టుటమొదలట్టి పృథుభోగముగా మదిసెంచి మూత్రిముల్
విట్టునెపెట్టు భూమిపయి వీడెదుఁగాని యెఱుంగ దెద్దియున్.
గట్టిడివెట్టిగొల్లలకు జ్ఞానము దెచ్చటినుండి వచ్చెడిన్. ౨౨౭

కం॥ కడజాతివాండ్రుసహితం బొడఁబడి యొనరింపలేని యొసుదుడుకుపనుల్
జడియక చేతురు గొల్లలు బడుగా? యటుగాన నేమిపనిసేసితివీ! ౨౨౮

తే॥ క్రొత్త పెండ్లముతోడ నే కూరుచుండి జన్న మొనరింపవలెనన్న జగతి ఖ్యాత
యైన బ్రాహ్మణకన్యఁ బెండ్లాడరాదె మోసగాఁడవుపో వృథాముండ! నీవు. ౨౨౯

౭ [illegible]నారాయణరావుగారు, [illegible]పల్లి

౮ వేలూరి రామకృష్ణ గుప్తగారు, సదాశివపేట

౯ రామవారి బండేరావుగారు, అయినాపురం.

౧౦ రాచవారి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విద్యాపాఠశాలసంస్థాన ప్రధాన[illegible]

౧౧ ఘంటంభట్ల గారి వెంకటభుజంగము గారు - ముసలాపురం

౧౨ దంతు కుండేరావుగారు, కరణము - ముసలాపురం

౧౩ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు, పటేలు - ముసలాపురం

౧౪ కాసమాను హనుమయ్యగారు, నర్సారావుపేట

౧౫ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

౧౬ భాస్కరరాయుని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౭ నరసింహస్వామివారు, యాదగిరి

౧౮ వీరరాయల హనుమంతరావుగారు, రాయగిరి

౧౯ జాలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు

౨౦ మెదక్ కిషన్ రావు దేశముఖు గారు, నల్లపల్లి

౨౧ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, హాపయపాలెము

౨౨ చిక్కరాజు పుట్టపల్లి రావుగారు, కరణం, చెలకుర్తి

౨౩ కవులూరి నరసింహారావుగారు, ఈలప్రోలు

౨౪ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన్స్పెక్టరు, ప్రత్తి[illegible]

౨౫ నడింపల్లి నరసింహారావుగారు, రిజిష్ట్రారాఫీసు క్లార్కు, క్రోసూరు

౨౬ గాచకొండ వెంకటరామయ్యగారు, యెనమదల

౨౭ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన్స్పెక్టరు - పిడుగురాళ్ళ

౨౮ మండ చిన వెంకయ్యగారు, దండమూడి.

౨౯ శ్యామాప్రతుల గోపాలరావుగారు - వంగల్లు

౩౦ కన్నయ్యగారి సంగయ్యగారు - ముసలాపురం

౩౧ చక్కలం పాపయ్యగారు - ముసలాపురం

౩౨ తాళ్లవెలిమె లింగన్న సుకద్దంగారు - గడిపెద్దాపురం

౩౩ కిషన్ రావు దేశపాండ్యాగారు తాళ్లపల్లి

౩౪ సుబ్బారెడ్డి దేశముఖు గారు, [illegible]గసాగరం.

౩౫ రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖు గారు, [illegible]పురం

౩౬ చివుకుల శ్రీరామశర్మగారు - నాగులుప్పలపాడు

౩౭ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము

౩౮ [illegible]కిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము

౩౯ లక్ష్మీనారాయణ గారు, సెట్టిగారు, అందోలు

౪౦ [illegible]టికాల రాజేశ్వరరావుగారు - వకీలు కంభంమెట్టు

అభినవ సరస్వతి

సంపాదకుండు:— నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపబడును. చందా సం॥ 1 కి రు 3–0–0

ఈ కార్యస్థానమున దొరకు పుస్తకములు.

1	కరటకోద్ధారిణి [పూరి వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము (మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
12	పత్నీలనీతిశతకము	...	0	1	0
13	శివానందలహరి (తంగెడ రామకృష్ణకవి)	...	0	4	0
14	నర్సారావుపేట శతావధానము (తిరుపతి వెంకటీయము)		0	3	0
15	పశ్యాంపుశ్యాం	...	0	2	0
16	పశ్వశబ్దవిచారము	...	0	2	0
17	పురశ్చరణము	...	0	2	0
18	శంతనురాజచరిత్ర	...	0	14	0
19	వర్ణవ్యవస్థ	...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము (౧ సంపుటము)		1	0	0
25	డిటో . నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
26	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
27	ధర్మనిర్ణయము.		0	4	0
28	భారతీయ తారతమ్యనిర్ణయము (మల్లాదిరామకృష్ణవిద్యాచ్ఛయనులుగారు)		0	4	0

అభినవసరస్వతి కార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్లపోస్టు,
గుంటూరు జిల్లా